మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 13-07-2025 | సంపుటి : 14 | సంచిక :37 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 13-07-2025 | Volume :14 | Issue:37 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## లక్ష్మణ్ ఫైర్



ఢిల్లీ: బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. ఇవాళ(శనివారం) ఢిల్లీ వేదికగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు లక్ష్మణ్.

2లో

## తెలంగాణలో

# రోహిత్ వేముల చట్టం



తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు నియామకం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది కాంగ్రెస్. రోహిత్ వేముల ఆత్మహత్యకు కారకులైన వారికి పదవులివ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు తెలంగాణ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క. బిజెపి అధిష్టానం తమ నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలన్నారు. 2016 హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో దళిత బిడ్డ వేముల రోహిత్ ఆత్మహత్య వంటి సంఘటనలు పునరావృతం కాకుండా త్వరలో తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురానున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తద్వారా దళితులు, గిరిజనులు, తమ వెనుకబడిన వర్గాలకు సమాన హక్కులు ఉండాలని కోరుకునే వారికి రక్షణ కల్పిస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. రోహిత్ వేముల కేసును తాము పునర్విచారణ చేసేందుకు కోర్టును ఆశ్రయించినట్లు భట్టి విక్రమార్క చెప్పారు. రోహిత్ వేముల మృతికి కారకులైనవారిని ఎవరినీ వదిలేది లేదని హెచ్చరించారు.

అయితే రోహిత్ ఆత్మహత్యకు ప్రేరేపించిన వారికి బీజేపీ పెద్ద పీఠ వేసి, ఉన్నతమైన పదవులను కట్టబెట్టిందని ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అడ్మిషన్స్ తీసుకునే దళిత విద్యార్థులందరికీ అడ్మిషన్‌తో పాటు ఇంత విషం ఒక తాడును కూడా ఇస్తే ఉరి వేసుకోవడానికి పనికొస్తుందని రోహిత్ వేముల వీసీకి రాసిన సూసైడ్ నోట్‌లో ఉంది. అప్పట్లో ఈ సూసైడ్ నోట్ దేశ ప్రజల మనసులను కలచివేసింది. అని డిప్యూటీ సీఎం వివరించారు. హెచ్ సీయూలో ఆత్మగౌరవంతో బతకడానికి కావలసిన హక్కులు కల్పించండి అంటూ వర్సిటీ వీసీకి అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ వినతి పత్రాన్ని ఇచ్చారన్నారు.

ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేని హెచ్ సీయూ ఏబీవీపీ యూనిట్ అధ్యక్షుడు సుశీల్ కుమార్ రోహిత్ వేములతో పాటు అసోసియేషన్ లోని మరో నలుగురు సభ్యులను దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ వీసీకి కంప్లైంట్ చేశారన్నారు. ఆ నలుగురిపై పోలీసు కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని వీసీపై ఒత్తిడి తీసుకురావడమే కాకుండా, హ్యూమన్ రిసోర్స్ మినిస్ట్రీ నుంచి వీసీపై ఒత్తిడి తెచ్చారని చెప్పారు. అదే సమయంలో ఎమ్మెల్సీ రామచంద్రరావు పోలీసులపై ఒత్తిడి తీసుకురావడంతో యూనియన్ సభ్యులపై పోలీసు కేసులు నమోదు చేశారన్నారు. నలుమూలల నుంచి ఒత్తిడిని తట్టుకోలేక వర్సిటీ అధికారులు రోహిత్ వేములతో పాటు మరో నలుగురిని రెస్ట్ గేట్ చేయడంతో మరో మార్గం లేక రోహిత్ వేముల ఆత్మహత్యకు పాల్పడ్డారని భట్టి విక్రమార్క వివరించారు. ఒకరికి రాష్ట్ర అధ్యక్ష పదవి, మరొకరి ఢిల్లీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్ట్ పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసు నమోదు చేయించిన నాటి ఎమ్మెల్సీ రామచంద్రరావును ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారని అలాగే రోహిత్ వేముల ఆత్మహత్యకు ప్రధాన కారకుడుగా భావిస్తున్న సుశీల్ కుమార్‌ను ఢిల్లీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి కట్టబెట్టిందని మండిపడ్డారు. దళితులు గిరిజనులను ఇబ్బంది పెట్టి వారు మరణం అంచుల దాకా వెళ్లేలా టార్గెట్ చేసే వారికి బీజేపీ నాయకత్వం పదవులు ప్రోత్సాహకాలు ఇచ్చి తమ మార్క్‌ను చూపించుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత బిడ్డలపై చూపుతోన్న వివక్షకు బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

2లో

# మహేష్ గౌడ్ సెటైర్లు

## కవిత తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు..





హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఏ పార్టీలో ఉందో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో దెయ్యాలు ఉన్నాయని చెప్పిన కవిత వారి పేర్లు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి దెయ్యాలు పోయాయా? ఉన్నాయా చెప్పాలని నిలదీశారు. తాము బీసీ రిజర్వేషన్లు తెస్తే కవిత రంగులు పూసుకొని తీన్మార్ డ్యాన్సులు చేస్తోందని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో సామాజిక తెలంగాణ రాలేదన్న కవిత ఆ పార్టీకి రాజీనామా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కవిత తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి, పులి కాలేదని దెప్పిపొడిచారు మహేష్ కుమార్ గౌడ్.బీసీ రిజర్వేషన్లపై కవిత నంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్లు చేసినప్పుడు కవితా లిక్కర్ స్కాంలో ఊసలు లెక్కపెడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి కట్టబెట్టారని ప్రశ్నించారు. బీసీలపై బీజేపీ చిత్త శుద్ధి ఏంటో తేలిపోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే బీసీలకి రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అని తాము పదే పదే ఏఐసీసీ హై కమాండ్ దగ్గర పట్టుబట్టడం జరిగిందని గుర్తుచేశారు. తన కోరికను, రాహుల్‌గాంధీ ఆశయాన్ని నెరవేర్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీఎం

2లో

## భద్రాద్రి భూముల కబ్జాపై స్పందించవా..

హైదరాబాద్, జూలై 12 భద్రాద్రి రామచంద్రస్వామి దేవస్థాన భూములు కబ్జా అవుతుండడంపై స్పందించవా..? రామచంద్రా..! అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. భద్రాచల ఆలయానికి చెందిన 889 ఎకరాల భూమి ఆంధ్రప్రదేశ్ పరిధిలో కబ్జాకు గురైతే.. బీజేపీ నేతల నుంచి ఒక్కమాట కూడా రాకపోవడం శోచనీయమని శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఈ అంశంపై మాట్లాడేందుకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావుకు సమయం



2లో

## అమెరికా స్ఫూర్తితో

# తెలంగాణలో అభివృద్ధి



హైదరాబాద్, జూలై 12 అమెరికాకు, తెలంగాణ రాష్ట్రానికి మధ్య ఎంతో సారూప్యత ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఓటమిని అంగీకరించకుండా, ఎప్పుడూ బలమైన దేశంగా అనేక అంశాల్లో అమెరికా సానుకూల మార్గంలో పరిష్కారాలను చూపిందని చెప్పారు. తెలంగాణ కూడా అదే స్ఫూర్తితో పనిచేస్తూ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హోటల్ తాజ్‌కృష్ణలో శుక్రవారం జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమెరికా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యానికి మార్గదర్శిగా, నిరంతర ఆవిష్కరణలతో అమెరికా.. ప్రపంచ దృక్కోణాన్ని మార్చిందని చెప్పారు. 2008లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్‌లో అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఏర్పాటైందని గుర్తుచేశారు. భారతదేశంతో దౌత్యపరమైన సంబంధాలను మెరుగుపరుచుకోవడంలో

2లో

## 51 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందించిన ప్రధాని మోదీ



2లో

# దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు గుడ్‌న్యూస్..

## ఉచితంగా రూ. 50 వేలు అందజేత

దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబిగా మారేందుకు తెలంగాణ ప్రభుత్వం మరోసారి ముందుకొచ్చింది. వ్యవసాయం, సేవా రంగాలు, స్వయం ఉపాధి పరిశ్రమల ద్వారా వారికీ జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి పునరావాస పథకాలను చేపట్టింది. దివ్యాంగులు సాధారణంగా జీవించేందుకు, ఉపాధి అవకాశాలు పొందేందుకు ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రత్యేక సబ్సిడీ పథకం అందిస్తోంది. కరీంనగర్ జిల్లాలో 21 యూనిట్లు మంజూరయ్యాయి.పథకం సబ్సిడీ వివరాలు..

పథకం వివరాల విషయానికి వస్తే%ా% బ్యాంకు లింకేజీ అవసరం లేకుండానే

2లో





# వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి అన్నది జులై 12:** తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిందని ఈనెల 14వ తారీఖున నియోజకవర్గంలో నిర్వహించేటటువంటి ముఖ్యమంత్రి సభలో విద్యా వైద్య రవాణా సదుపాయాలు కల్పించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సాయిబాబు ప్రభుత్వాన్ని కోరారు సాగునీటి రంగంలో కూడా వారాబంది విధానాన్ని రద్దుచేసి రైతులకు నిత్యం సాగునీరు అందించేలా కృషి చేయాలన్నారు నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృత్తి విద్యా కళాశాల లేదని తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రికి పూర్తి నిధులు కేటాయించి దానికి అనుగుణంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కేంద్రాన్ని రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మోత్కూర్ ను కూడా రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలన్నారు నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసి నిధులు కేటాయించకుండా ఉన్నారని ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలన్నారు తిరుమలగిరి పట్టణంలో మినీ బస్ డిపోను ఏర్పాటు చేయాలన్నారు మోత్కూర్ లో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్నారు రుద్రమ చెరువును రిజర్వాయర్ చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలి అన్నారు ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుచేసి యువత ఉపాధి కల్పించాలని కోరారు ప్రసిద్ధపనిగిరి బౌద్ధ క్షేత్రానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు నియోజకవర్గంలోని అనేక అంతర్గత రహదారులు అద్వాన



పరిస్థితిలో ఉన్నాయని అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా లేదని వెంటనే రహదారుల నిర్మాణం పూర్తి చేసి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ప్రజలకు బియ్యం ఉచితంగా ఇచ్చేది మాత్రం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వమే అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు గాజుల మహేందర్ మండల ప్రధాన కార్యదర్శి సంకృనాయక్ పూ సపల్లి శ్రీనివాస్ పొడిటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూడలేని ..కబోది గాదరి కిషోర్.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మందుల సామేలు పై విమర్శలు చేయడం తగదు.**

**నియోజకవర్గంలో 1400 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు.**

**కెసిఆర్, కేటీఆర్ మెప్పు కొరకే కిషోర్ .. విమర్శలు.**

**చింతకుంట్ల వెంకన్న తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 12:** తుంగతుర్తి నియోజకవర్గంలో 1400 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు సాగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుపై అసత్య ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కళ్ళుండి అభివృద్ధి చూడలేని కబోది అని తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్, కేటీఆర్ మెప్పు కొరకే గాదరి కిషోర్ అభివృద్ధి జరుగుతున్న నేడు తప్పుడు మాటలు మాట్లాడడం అతని వివేకానికి నిదర్శనమని అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో 45 కోట్ల నిధులతో 100 పడకల దవాఖాన అభివృద్ధి సాగుతున్నది. తిమ్మాపురం కోడూరు కొమ్మల సంఘం మీదుగా వెంకేపల్లి వరకు బ్రిడ్జితో సహా 32 కోట్లతో అభివృద్ధికి నిదర్శనం. గడిచిన 30 సంవత్సరాల కాలంలో ఏ ఎమ్మెల్యే చేలేని పనిని వెంబటిలో దళిత వీధుల్లో ఐటెన్షన్ వైర్లు మార్పించిన ఘనత మందుల సామేలు దక్కిందని అన్నారు. తుంగతుర్తి నుంచి రావులపల్లి ఎక్స్ రోడ్డు వరకు 13 కోట్ల నిధులతో నేడు రోడ్డు నిర్మాణ పనులకు కొనసాగుతున్నాయి. నీవు ఎప్పటినుంచి గొట్టిపర్తికి పోయేటప్పుడు వెళ్లే రహదారి పనులు కనబడుట లేదని విమర్శించారు. ఉద్యమ నాయకుడు దళిత బిడ్డ దళిత ఎమ్మెల్యే మందుల సామేలుపై నీ విమర్శలు చదువుకున్న సంక నాకి పోయాయని అన్నారు. అక్రమ ఇసుక దోపిడీ, డబ్బు సంపాదన కొరకు ఏకంగా రైతులనే చంపిన చరిత్ర నీదని అన్నారు. ముఖ్యమంత్రి ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేస్తే నిన్ను రానున్న రోజుల్లో గ్రామాల్లో తిరగనియ్యమని ఘాటుగా హెచ్చరించారు. ఈనెల 14న తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి వెనకబడుతున్న తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం వస్తున్నారని ప్రత్యేక నిధులు రానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కలకోట్ల మల్లేష్ దాసరి శ్రీనివాస్ మంగళపల్లి నాగరాజు చంటి తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్ యూనివర్సిటీ కి చెందిన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జనాభా దినోత్సవం






**పోచారం జులై 12 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచర్ మున్సిపల్ పరిధిలోని అనురాగ్ యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ %-××%, మేరా జనాభా దినోత్సవం %-% 2025ను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ప్రధానంగా జనాభా సంబంధిత సమస్యలపై అవగాహన పెంచడమే కాక, సుస్థిరమైన మరియు సమానత్వపూరిత సమాజ నిర్మాణంలో యువత పాత్రను ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుంది. కార్యక్రమం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రార్థనతో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ టి. ఐశయ్య డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా యువత సమన్వయకర్త , మేరా యువ భారత్ రంగారెడ్డి, తన ప్రసంగంలో యువత సామాజిక బాధ్యతను తెలుసుకోవాల్సిన అవసరం, అలాగే జనాభా నియంత్రణలో వారు పోషించగల కీలక పాత్రను ప్రేరణాత్మకంగా వివరించారు, తదనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, అనురాగ్ యూనివర్సిటీ, ఎన్ఎస్ఎస్ యూనిట్లు సమాజ అభివృద్ధిలో యువత శక్తిని ఎలా సద్వినియోగం చేసుకోవచ్చో చక్కగా వివరించారు. డా.మహీపతి శ్రీనివాస్ రావు , డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, అనురాగ్ యూనివర్సిటీ, భారతదేశ జనాభా మార్పులు, సవాళ్లు మరియు వాటికి అనుగుణంగా అభివృద్ధి విధానాలను రూపొందించే అవసరంపై లోతైన అవగాహనను అందించారు. ఈ సందర్భంగా ముఖ్య ఆకర్షణగా జనాభా స్థిరీకరణ సుస్థిర అభివృద్ధికి మార్గం అనే అంశంపై ఎలొక్యూషన్ పోటీ నిర్వహించబడింది. అనురాగ్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు మరియు ఎన్ ఎస్ఎస్ స్వచ్ఛందులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు జనాభా నియంత్రణకు సంబంధించి తమ అభిప్రాయాలను స్పష్టంగా, బలంగా వ్యక్తపరిచారు. విజేతల ప్రతిభను గుర్తించడానికి మరియు ప్రోత్సహించేందుకు మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు స్మృతిచిహ్నాలు, ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది. వారు ప్రదర్శించిన ప్రసంగ నైపుణ్యం, అంశానికి అనుగుణత మరియు సామాజిక చైతన్యం అతిథులచే అభినందించబడింది. కార్యక్రమ ముగింపులో ఎన్ఎస్ఎస్ యూనిట్ %- ××% ప్రోగ్రాం ఆఫీసర్ పి. చిన్న శ్రీనివాస్ రావు ఓటు ఆఫ్ థాంక్స్ ఇచ్చారు. ఆయన, మేరా యువ భారత్ అధికారులకు, ముఖ్య అతిథులకు, విశ్వవిద్యాలయ నాయకత్వం, బోధనా సిబ్బంది మరియు విద్యార్థి స్వచ్ఛందులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం నా కోసం కాదు నీ కోసం అనే ఎన్ఎస్ఎస్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, యువతలో సామాజిక బాధ్యతను వివరించడం మరియు జనాభా సమస్యలపై అవగాహన పెంచడంలో విజయవంతంగా నిలిచింది.

# సిఎం సభ ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలోనూతన రేషన్ కార్డులు పంపిణి చేసేందుకు జూలై 14 న తిరుమలగిరి పట్టణంకు విచ్చేస్తున్న సందర్భంగా శనివారం సభ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను స్టేజిని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు అనంతరం వాహనాలు నిలుపుటకు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. బార్కెట్స్ ఏర్పాటు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్ ని నియంత్రించాలని పార్కింగ్ స్థలాలకి అప్రోచ్ రోడ్లు పూర్తి చేయాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు,డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం ప్రసాద్, తహసీల్దార్ హరిప్రసాద్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్ర నాయకులకు పాలాభిషేకం చేసిన ఉప్పల్, చిల్కానగర్ కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్):** స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ ఉప్పల్,చిలకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బజారు జగనాథ్ గౌడ్, ఈగ అంజన్న, తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, కొంపల్లి బాలరాజు, ఆగం రెడ్డి,మంచాల రఘు,తూర్పటి జంగయ్య, కిరణ్, భాస్కర్ రెడ్డి,నలవెల్లి మహేందర్,విజయ్, అలుగుల అనీల్ కుమార్, అల్వాలా భాస్కర్, రామ్ రెడ్డి,నోముల సురేష్, నాగారం వెంకటేష్,ప్రేమ్, మల్లేష్, సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి, చిన్నా,శంకర్, జంగదీష్,సోను, భాస్కర్ రావు, రాధా కృష్ణ, ఉదయ్ భాస్కర్, సుశీల ,హేమలత , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్- నారపల్లి కారిడార్ పనులు పూర్తి చేయాలని సిపిఎం సంతకాల సేకరణ



**ఉప్పల్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నుండి నారపల్లి వరకు ఉన్న కారిడార్ పనులను పూర్తి చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డు లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఉప్పల్ నుండి నారపల్లి వరకు చేపట్టిన కారడార్ పనులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనే జాప్యం జరుగుతుందని ఆరోపించారు. వెంటనే కారిడార్ పనులు చేపట్టి పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వారు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె. వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు నాగరాజు, పెద్ద స్వామి, ఉపేందర్, మేడ్చల్ జిల్లా మహిళా సంఘం ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు సృజన, వినోద, సిపిఎం పార్టీ నాయకులు రాజు, వజ్రయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల పోరాటం ఆత్మగౌరవ పోరాటం:జన సమితి నేత నరసయ్య



**హైదరాబాద్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్)** తెలంగాణ ప్రాంతంలోని అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులు చేస్తున్న పోరాటం తమ ఆత్మ గౌరవ పోరాటమని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అన్నారు.తెలంగాణ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ జరిగిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఏజెన్సీల వ్యవస్థను వెంటనే రద్దుచేసి ఉద్యోగస్తులకు నేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడకుండా నేరుగా ప్రభుత్వం జీతాలు చెల్లించడం ద్వారా అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదని, ఈఎస్ఐ ,పీఎఫ్ వంటి అవకాశాలు లేవని, సెలవులు లేవని, ఏజెన్సీల ఆర్థిక దోపిడీ ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని నరసయ్య విజ్ఞప్తి చేశారు. ఉద్యోగస్తులు చేస్తున్న పోరాటానికి తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వారి పోరాటానికి అండగా ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ ధర్నా లో అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జేఏసీ చైర్మన్ లక్ష్మయ్య, అధ్యక్షుడు శ్రీధర్, జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జహీర్ అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి జగదీష్, నాయకులు భగవతి రెడ్డి, యాదగిరి ,వరలక్ష్మి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ను సత్కరించిన న్యూ రాఘవేంద్ర నగర్ కాలనీవాసులు

### ౦ సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



**ఉప్పల్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్ ):** చాలాకాలంగా పెండింగ్లో ఉన్న డ్రైనేజీ రోడ్డు నిర్మాణ పనులను పరిష్కరించిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ను శనివారం న్యూ రాఘవేంద్ర నగర్ కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. న్యూ రాఘవేంద్ర నగర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో రాఘవేంద్ర నగర్ నుండి ఇందిరానగర్ వెళ్లే దారిలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులు పరిష్కరించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది.

జరుగుతున్న పనులను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ శనివారం స్వయంగా పర్యవేక్షించారు. గత కొద్ది కాలంగా పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేసి కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, నరసింహ, రవి, కాలనీవాసులు సత్తయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, రహీం భాయ్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్

### ౦ నియోజకవర్గంలోని బీసీలకు న్యాయం చేయాలని కోరిన రవికుమార్



**ఉప్పల్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్ ):** ఏఐసిసి సెక్రెటరీ తెలంగాణ ఇన్చార్జ్ విశ్వనాథన్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ లను శనివారం గాంధీభవన్ లో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లో బీసీలకు లకు న్యాయం చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ కోరారు. రాహుల్ గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి లు బీసీల అభ్యున్నతి కొరకై పాటుపడుతున్న నేపథ్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిందని గడ్డం రవికుమార్ పేర్కొన్నారు . దీనిలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం లో బీసీలకు ఉన్నత స్థాయి పదవులు కల్పించాలని ఆయన కోరారు. స్పందించిన తెలంగాణ ఇన్చార్జి విశ్వనాథన్ ఉప్పల్ నియోజకవర్గం బీసీలకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు గడ్డం రవికుమార్ తెలిపారు. బీసీలకు న్యాయం చేకూర్చేందుకే 42 శాతం రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.



# కొలిక్కి వచ్చిన పునర్విభజన

బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ఆర్డినెన్స్ జారీకి ఇటీవల క్యాబినెట్ నిర్ణయించడంతో జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు వేగవంతమైంది. ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. మూడు నెలల వ్యవధిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఇటీవల తీర్పు వెలువరించడం, మరో వైపు పార్టీ ఎన్నికలకు సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయడం అధికారులు ఆ దిశగా ఏర్పాట్లలో తలమునకలవుతున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. మూడు, నాలుగు నెలల క్రితం నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల పునర్విభజనపై తాజాగా తుది కసరత్తు పూర్తి చేశారు. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో పెరిగిన కొత్త మండలాల వారీగా ఎన్నికలు నిర్వహించడానికి నిర్ణయించారు. తాజాగా జిల్లాలో రెండు ఎంపీపీలు, రెండు జడ్పీటీసీ స్థానాలు, రెండు ఎంపీటీసీ స్థానాలు పెరిగాయి.జిల్లాలో పెరిగిన మండలాలకు అనుగుణంగా ఎంపీటీసీ స్థానాల పునర్విభజన కొలిక్కి వచ్చింది. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో భీమారం, ఎండపల్లి మండలాలు కొత్తగా ఏర్పాడ్డాయి. ఈ మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు పెరిగాయి. అదే విధంగా గత చివరి మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల సమయంలో జిల్లాలో 214 ఎంపీటీసీ స్థానాలుండగా ప్రస్తుతం వాటిని 216కు పెంపు చేశారు.

# ఖబర్దార్ గాదారి కిషోర్ నీ పాలనలో అన్ని నేరాలు-ఘోరాలే..

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకన్న యాదవ్

**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తుంగతుర్తి నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పై, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పై, స్థానిక శాసనసభ్యులు మందుల సామెలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న అన్నారు.

వారు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ

నీ హయాంలో.. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడింది..

ఇసుక దందా, భూదందాలతో కోట్లాది రూపాయల కొల్ల గొట్టావు..

గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు పరిధిలో 51 వేల ఓట్ల తో వోడ గొట్టారు..

ప్రాజెక్ట్ అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం..

కమిషన్ లు అంటేనే

బి ఆర్ ఎస్ ప్రభుత్వం..

మా నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో ఎక్కడ తిరగనియ్యం..

మీ హయాంలో నియోజకవర్గంలో ఏ ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు వచ్చిందా..

ఏ ఒక్కరికైనా ఇందిరమ్మ ఇల్లు వచ్చిందా..

నువ్వు రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉండి తుంగతుర్తి నియోజకవర్గం దోపిడీ చేశావు, దొంగ నోట్ల దందా, భూ దందాలు, ఇసుక మాఫియా చేసి వేల కోట్ల రూపాయలు కొల్ల బెట్టావ్..

రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తున్నాడు..

భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడ కూడా సన్నబియ్యం ఇవ్వడం లేదు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు సన్న బియ్యం ఇచ్చిన ఘనత మాదే అని అన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుంగతుర్తిలో అడుగుపెట్టే అర్హత లేదు

### మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** ఎన్నికల ముందు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గంలో అడుగుపెట్టే అర్హత లేదని బిఆర్ఎస్ నాయకులు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీ ల పేరుతో420 హామీలను ఇచ్చి మాయమాటలతో అధికారం లోకి వచ్చిన రేవంత్ రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గంలో అడుగుపెట్టి అర్హత లేదని ఆయన చెప్పారు ఇచ్చిన గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అని చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలు కూడాహామీలు అమలు కాలేదని అని చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గం లో రైతుబంధు రైతు రుణమాఫీ కళ్యాణ లక్ష్మి అమలుక కావడం లేదని ఆయన అన్నారు అలాగే స్థానిక శాసనసభ్యుల మందుల సామేలు సొంత గ్రామం అడ్డగూడూరు మండలం ధర్మారం


తో పాటు జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సొంత గ్రామం తాటిపాముల

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్వంత శాలిగౌరారం గ్రామాల్లోనే నేటి వరకు ప్రభుత్వ పథకాలు అమలు కాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు ఈ విషయంపై తాను బహిరంగ విచారణకు సిద్ధమని అని చెప్పారు ఒకవేళ ఈ గ్రామాల్లో అన్ని పథకాలు అమలు అయినట్లయితే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని అన్నారు ఒకవేళ అమలు కాకపోతే వారు తమ పదవులకు రాజీనామా చేస్తారని ఆయన సవాల్ విసిరారు ఈ విషయంపై బహిరంగ విచారణ జరపాలని ఆయన కోరారు నియోజకవర్గంలో 1200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని ప్రకటిస్తున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు జరిగిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని అలాగే అభివృద్ధిపై ఏ గ్రామాల్లో ఏమి చేయాలో కనీస అవగాహన కూడా లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన కోరారు గత తమ ప్రభుత్వంలో మంజూరైన పథకాలకే ఇప్పుడున్న శాసనసభ్యులు మందుల సామేలు శంకుస్థాపనలు చేస్తున్నారు తప్ప కొత్తగా మంజూరైనవి ఏమీ లేవని ఆయన అన్నారు. ఒకవేళ మంజూరు అయితే జీవో కాఫీలతో ప్రజల ముందుకు రావాలని ఆయన సవాల్ విసిరారు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వహంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని అని చెప్పారు గతంలో తుంగతుర్తి నియోజకవర్గానికి శ్రీరాంసాగర్ ద్వారా 17 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి సహకారంతో కాళేశ్వరం ద్వారా 1,25,000 ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందని ఆయన చెప్పారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక స్థానిక శాసనసభ్యులు కనీసం పంటలకు నీరు అందడం కూడా లేదని అని విమర్శించారు రైతుల పండించిన ధాన్యాన్ని ఐకెపిల ద్వారా కొనుగోలు చేయడంలో జాప్యంతో పాటు లారీలు రాక రైతులు చాలా ఇబ్బందులకు గురయ్యానని ఆయన అన్నారు కనీసం ధాన్యాన్ని కొనియంత స్తోమత కూడా ఈ ప్రభుత్వం దగ్గర లేదని ఆయన చెప్పారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 14న జరిగే తిరుమలలో జరిగే బహిరంగ సభలో తుంగతుర్తి నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేస్తారో సభాముఖంగా ప్రకటించాలని ఆయన కోరారు లేదా ప్రభుత్వ పథకాలు పూర్తిగా అమలు చేయడంలో విఫలమైనా అని చెప్పి ప్రజలకు సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరు సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి రైతు సమన్వయ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎస్సై రజాక్ నాగారం మండల శాఖ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తుంగతుర్తి మండల శాఖ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అడ్డగూడూరు మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జాజిరెడ్డిగూడెం మండల శాఖ అధ్యక్షులు గుండ గాని సోమేష్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు కల్లెట్లపల్లి శోభన్ బాబు గుండగాని అంబయ్య ధూపటి రవీందర్ మోరిసెట్టి ఉపేందర్ తెడ్డు భాస్కర్ కందుకూరి బాబు వై రవిందర్ సురేందర్ అనగందుల మల్లేష్ వీరయ్య మాజీ సర్పంచులు దరావత్ దేవా, రవి టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో బస్సు డిపోను వెంటనే ఏర్పాటు చేయాలి.

### <u>డిపో ఏర్పాటు ప్రస్తావన లేకుంటే ముఖ్యమంత్రి సభను అడ్డుకొని తీరుతాం</u>

### <u>బస్ డిపో కన్వీనర్ కడెం లింగయ్య..</u>





**సూర్యాపేట జిల్లా. (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)**తిరుమలగిరిలో బస్ డిపోను వెంటనే ఏర్పాటు చేయాలని, ఆ ప్రస్తావన లేకుండా సీఎం సభ పెడితే అడ్డుకొని తీరుతామని తిరుమలగిరి బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య అన్నారు. తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో అనేక దఫాలుగా మంత్రులకు ఎమ్మెల్యేలకు కలెక్టర్ కు అనేకమంది అధికారులకు మెమోరండం ద్వారా వినతి పత్రాల ద్వారా తెలియచేయడం జరిగినది రేపు 14వ తారీకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా తిరుమలగిరి కి రావడం జరుగుతుంది మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు బస్ డిపో సాధన కమిటీ ముఖ్యమంత్రి తుంగతుర్తి ప్రాంతం అనేక విధాలుగా వెనకబడి ఉన్నది వీటన్నిటిని తమరు పరిష్కరిస్తారని, ఈ ప్రాంత ప్రజలు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దేవాదుల ప్రాజెక్టు తక్షణమే ఏర్పాటు చేసినట్లయితే ఈ ప్రాంతంలో రైతులకు అనేక విధాలుగా మేలు చేసిన వారు అవుతారు తిరుమలకు నిర్మాణం లేక అనేకమంది ప్రయాణికులు ఇబ్బందులు పడతా ఉన్నారు తిరుమలగిరి నాలుగు జాతీయ రోడ్ల సెంటర్లో ఉన్నది కానీ ఇక్కడ బస్ డిపో లేకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడతారు బల్డిపో ఏర్పాటు చేసినట్లయితే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి చెందటానికి అనేక వనరులు బస్ డిపో ముడిపడి ఉన్నవి అందుకని తిరుమలగిరిలో తక్షణమే బస్ డిపో ఏర్పాటు చేయాలని బస్సు డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య కోరడమైనది ఈ కార్యక్రమంలో బస్ డిపో సాధన కమిటీ సభ్యులు ఎస్కే పాషా, వేల్పుల లింగయ్య, చిలకల రమేష్, నలుగురి రమేష్, కొండ సోమయ్య, పోరెల్ల లక్ష్మయ్య, రూపని రాములు, చేరబోయిన హనుమంతు, అనంతుల శ్రీనివాస్ ,ఉపేందర్ ఇందుకూరి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదు..

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సం దీప్‌కుమార్ ఝా స్పష్టం చేశారు. శనివారం తంగళ్ల పల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జిల్లెల్ల గ్రామానికి చెందిన 26మంది లబ్ధిదారులకు ఇందిర మ్మ ఇళ్ల మంజూరు పత్రాలు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహీందర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ లబ్ధిదారులు వారికి కేటాయించిన ఇళ్లలోకి వెంటనే వెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా రాళ్లపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇళ్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. మండలంలోని ఇందిర మ్మ ఇళ్ల పురోగతిపై పీడీ హౌసింగ్, ఎంపీడీవోలను అభినందించారు. అనంతరం కేకే మహీందర్‌రెడ్డి మాట్ల డుతూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలలో ఇబ్బందులు పడవద్దని అన్నారు. ఏమైన ఇబ్బందులు తలెత్తితే అధి కారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుకోవాలని సూచించారు. ఇసుక, మట్టి కొరత లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, హౌసింగ్ పీడీ శంకర్, డీపీవో షర్ఫోద్దీన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జల్గం ప్రవీణ్‌కుమార్, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, పొన్నాల పర్శరాములు, ఆరెపల్లి బాలు, ఇట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.మట్టి కోసం లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో హస్తకళల ఎగ్జిబిషన్ ప్రారంభం





**ఉప్పల్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ మినీ శిల్పారామం లో పది రోజుల హస్త కళల “థీమాటిక్ ఎక్సహిబిషన్”ను అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ , ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, సెంట్రల్ బ్యూరో అఫ్ కమ్యూనికేషన్ , సువర్చలా అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా , శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి. కిషన్ రావు, దోశాడ కృష్ణ చారి సిల్వర్ ఫిలిగురి నేషనల్ అవార్డీ , ఏపిపిసి అసిస్టెంట్ డైరెక్టర్ విజయ సాగర్ రెడ్డి లు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఎక్సహిబిషన్ ని ప్రారంభించారు. ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన హస్తకళా ఉత్పత్తుల స్టాల్స్ ని కలియ తిరిగి చూశారు. వారు తయారు చేసే పద్దతిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రోత్సహకాలు మరియు ట్రైనింగ్ తీసుకొని వారి జీవోనోపాధిని మెరుగుపరుచుకుని తయారు చేసిన ఉత్పత్తులను అమ్మకాలు చేస్తున్నారు. హస్తకళా కారులను ప్రోత్సహించవలసినదిగా ముఖ్య అతిధిగా విచ్చేసిన శృతి పాటిల్ కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం పావని శ్రీలత శిష్య ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు తిలకించారు. ఈ ఎక్సిబిషన్ లో వివిధరకములైన హస్త కళలు కొండపల్లి బొమ్మలు , నరసాపురం లేసు, చేర్యాల పెయింటింగ్స్, సవర పెయింటింగ్స్, లక్క బొమ్మలు, పామ్ లీఫ్ క్రాఫ్ట్, బోబిన్ లేస్ మొదలైనవి సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. జులై 12 వ తారీకు నుండి హైదరాబాద్ లోని ఉప్పల్ మినీ శిల్పారామం నందు హస్తకళల థెమటిక్ ఎక్సిబిషన్ ప్రారంభం అవుతున్నది. ఈ ఎక్సిబిషన్ , అభివృద్ధి కమిషనర్ ( హస్తకళలు), మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ , గోవెర్నమెంట్ అఫ్ ఇండియా వారి ఆర్థిక సహకారంతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ , హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతుంది. ఈ ఎక్సిబిషన్ 10 రోజులు అనగా జులై 21 వ తారీకు వరకు జరుగును. ఈ ఎక్సిబిషన్ లో వివిధరకములైన హస్త కళలు అనగా కొండపల్లి బొమ్మలు , నరసాపురం లేసు, చేర్యాల పెయింటింగ్స్, సవర పెయింటింగ్స్, లక్క బొమ్మలు, పామ్ లీఫ్ క్రాఫ్ట్, బోబిన్ లేస్ మొదలగు హస్త కళల ప్రదర్శన మరియు అమ్మకం 50 మంది ఆర్టిసన్స్ తో చేయబడును. మరియు ప్రతిరోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన కలదు.

# భూగర్భ డ్రైనేజీ,మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ఎమ్మెల్యే ఎస్ డి ఎఫ్ జలమండలి నిధులు రూ.2 కోట్ల 15 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణం పనులకు , మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.చందానగర్ డివిజన్ పరిధిలోని వేము కుంట, ఇందిరానగర్,సురక్ష ఎనక్లేవ్, శంకర్ నగర్,హుడా ఫేస్ 2, %ూూ% నగర్ కాలనీలలో రూ. 1 ఒక కోటి 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో,మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ రూ. 50 లక్షల రూపాయలతో,అదేవిధంగా హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని నందిని నగర్, సాయి నగర్ కాలనీలలో కార్పొరేటర్లు పూజిత గౌడ్,జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి రూ. 60 లక్షల 50 వేల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ రోజు వేము కుంట, ఇందిరానగర్,సురక్ష ఎనక్లేవ్, శంకర్ నగర్,హుడా ఫేస్ 2, %ూూ% నగర్ కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి గాని ,కార్పొరేటర్ గార్ల దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారుల డిజిఎం నారాయణ, మేనేజర్లు సునీత, శిరీష మరియు నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్ర నేతలకు పాలాభిషేకం చేసిన ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లను బీసీలకులి కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్,విజయ్ లు పాలభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రవణ్, ఉపేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు సతీష్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య, టెంపుల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి, వెలిగొండ డైరెక్టర్ ప్యాట మురళి, టెంపుల్ చైర్మన్ రాజు రెడ్డి, ఎన్ జి ఆర్ ఐ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ రఘు, కిషన్ నాయక్, జల్లెల్ పాషా,కరిపే పవన్, భాను, ప్రకాష్,సిద్దులు, భాస్కర్,రాజు, చోట సుమిత్,మహిళా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడిగోప్పల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.



**నమస్తే హైదరాబాద్ :** దుర్గి మండలం లోని అడిగిగోప్పల గ్రామంలో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ %వీ%.జగ్గారావు పత్తిపంటలు పరిశీలించారు.పత్తి పంటలో పస్తుతం పచ్చ దోమ ఆశించినది దీని నివారణకు ఆసిటమీప్రిడ్ 1 లీటర్ నీటికి 1 గ్రాము కలిపి పిచికారి చేయాలి,ప్రస్తుతం లోటు వర్షపాతం వలన పత్తి పంట లో మొక్కలు వడ పడడం జరుగుతుంది. మొక్కలు బెట్టను తట్టుకొనుటకు మాల్టీ కే 19:19:19 ను 1 కేజీ మందు ను 100 లీటర్లు నీటితో కలిపి పిచికారీ చెయాలి. లేదా నానో యూరియా 1 ఎంల్ 1 లీటర్ నీటితో పిచికారీ చెయాలని తెలిపారు.అలాగే రైతు సోదర్లందరూ కూడ పత్తికి వాతావరణం ఆధరిత పంటల భీమా చేయించికోవాలని తెలియజేశారు. ఎకరకు భీమా 38000 రూపాయలు గాను 1900 రూపాయలు ప్రీమియామ్ చెల్లించాలి. మీ దగ్గర లో ఉన్న మీ సేవా కేంద్రం ను లేదా మీ రైతు సేవా కేంద్రం ను సంప్రదించండి.ఈ కార్యక్రమం లో మాచర్ల వ్యవసాయ సహాయ సంచలకులు శ్రీ వద్దుల జగదీశ్వర రెడ్డి, మండలం వ్యవసాయ అధికారి శ్రీ వై.అమీర్ రెడ్డి,గ్రామ ఉధ్యాన అధికారి శ్రీ సాంబ శివా నాయక్, మరియు గ్రామ రైతులు,అధికార్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ రేపుతున్న విచారణ



ఏపీలో రాజకీయాల్ని కుదిపేస్తున్న మద్యం కుంభకోణానికి 2019 ఆగస్టు నెలలో విత్తనం పడింది. వైసీపీ పవర్లోకి వచ్చిన మూడునెలల్లోనే లిక్కర్ పాలసీని సమూలంగా మార్చి, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం అమ్మకాలు జరిపేలా 3 వేలకు పైగా దుకాణాలకు అనుమతిచ్చి, నాణ్యత, ధర, బ్రాండ్లు అన్నీ తమ ఆధీనంలోనే ఉంచుకుని.. మూడువేల కోట్లకు పైగా వెనకేసుకున్నారన్నది అభియోగం.

ఈది శ్రీనివాస్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీఐడీ, గత ఏడాది సెప్టెంబర్లో ఎఫ్ఐఆర్ రాసింది. కేసు తీవ్రతను బట్టి ఎన్టీయార్ జిల్లా సీపీ ఎస్వీ రాజశేఖర్‌బాబు నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసి మద్యం స్కామ్‌ను ముందుకు జరిపింది కూటమి సర్కార్. ఐదేళ్లలో 3 వేల 500 కోట్లు ముడుపులు తీసుకున్నట్టు ప్రాథమికంగా నిర్ధారించి, మొత్తం 11 మందిని అరెస్ట్ చేసింది సిట్. రాజ్ కెసిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెరుకూరు వెంకటేష్ నాయుడు, కె. ధనుంజయ్‌రెడ్డి, పీ. క్రిష్ణమోహన్‌రెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప, దిలీప్‌కుమార్, చాణక్య.. వీళ్లందరూ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తొలి అరెస్టు జరిగిన 90 రోజుల్లోగా ప్రిలిమినరీ చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నది నిబంధన. అందుకే.. కేసు విచారణను స్పీడప్ చేసింది సిట్.

మిధున్‌రెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి, రాజ్ కెసిరెడ్డి సూత్రధారులుగా స్కామ్ నడిచిందని, కొందరు నగదు రూపంలో కొందరు బంగారం బిస్కెట్ల రూపంలో, కొందరు షెల్ కంపెనీల్లో పెట్టుబడుల రూపంలో ముడుపులు చెల్లించారని, ఇలా సేకరించిన పైకాన్ని ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుకు మళ్లించారని సిట్ చెబుతోంది. కానీ.. ఇవన్నీ సిట్ రిమాండ్ రిపోర్టుల్లో చేర్చిన అంశాలు. వీటిని లీగల్‌గా ప్రూవ్ చేయడం సిట్ ముందున్న అసలు ఛాలెంజ్. డబ్బులు తీసుకున్నారు సరే ఎక్కడ ఎలా ఎప్పుడు తీసుకున్నారు అనే ప్రశ్నలకు కోర్టులో సమాధానం చెబితేనే కేసు నిలబడే ఛాన్సుంది.

అటు.. లిక్కర్ కేసులో నిందితుల ఆస్తుల జప్తునకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. హైదరాబాద్ మాదాపూర్‌లోని అధాన్ డిస్టిలరీస్‌కు చెందిన బ్యాంకు ఖాతాలో ఉన్న 30 కోట్లు, లీల డిస్టిలరీస్ పేరుమీద పాండిచ్చేరిలో బ్యాంకు ఖాతాలో ఉన్న 2 కోట్ల 85 లక్షలు అటాచ్ చేసింది సిట్. ఈ నగదు మొత్తం మద్యం ముడుపుల నుంచి వసూలు చేసిందేనని ఆధారాలు కూడా సేకరించింది. గత ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన 8 కోట్ల నగదు లావాదేవీలతో పోల్చి చూస్తున్నారు అధికారులు. ఇప్పటికే మొదట దశలో 30 కోట్ల రూపాయల్ని అటాచ్ చేసింది. ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఇదొక కీలక పరిణామం.

లేటెస్ట్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవను పది గంటలపాటు విచారించింది సిట్. గత ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేసిన రజత్ భార్గవను ఇప్పటికే రెండుసార్లు విచారించారు. మూడోసారి పిలిచి, ఇప్పటివరకు విచారించిన వారి స్టేట్‌మెంట్లు ఆయన ముందుంచి ప్రశ్నలు సంధించి వివరాల్ని రాబట్టింది. చార్జ్‌షీట్ దాఖలుకు సంబంధించి మంచి స్టఫ్‌ను రాబట్టినట్టు తెలుస్తోంది. ఇటు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మరోమారు సిట్ నుంచి పిలుపు వచ్చింది. ఇప్పటికే ఏప్రిల్ 18న ఒకసారి విచారణకు హాజరయ్యారు విజయసాయిరెడ్డి. స్కామ్‌లో ప్రధాన సూత్రధారి కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డేనని, మద్యం పాలసీపై తన సమక్షంలోనే మూడు సార్లు సిట్టింగులు జరిగాయని ఆయన చేసిన వ్యాఖ్యలే సిట్ దర్యాప్తునకు ఊతమిచ్చాయి. అంతే స్పీడుతో అరెస్టులూ జరిగాయి. ఇవాళ సిట్ ఇంటరాగేషన్‌లో ఇంకెలాంటి షాకింగ్ విషయాలు చెబుతారో అనే ఉత్కంఠ నెలకొంది. 2019లో మద్యం పాలసీని మార్చినప్పటినుంచి 2024 ఎన్నికల్లో ముడుపుల్ని ఖర్చుపెట్టే వరకు ఏమేం జరిగింది.. స్కామ్ ఏటూ జెడ్ వివరాల్ని పొందుపరుస్తూ విజయవాడ ఏసీబీ కోర్టులో సిట్ చార్జ్‌షీట్ దాఖలు చెయ్యబోతోంది. ఈ చార్జ్‌షీట్ ద్వారానే మిగతా నిందితుల పాస్‌పోర్టుల్ని సీజ్ చేసేందుకు కోర్టు అనుమతి తీసుకుని.. విదేశాలకు పరార్ కాకుండా చర్యలు తీసుకోవచ్చని సిట్ భావిస్తోంది.

## 95 ఏళ్ల వయస్సు.. 20కిలో మీటర్ల నడక.. బతుకుకోసం ఆ వృద్ధురాలి తపన చూడండి..

కుక్కకాటుకు గురైన 95 ఏళ్ల వృద్ధురాలు రేబిస్ టీకా కోసం 20 కిలోమీటర్లు నడిచిన వెళ్లి వచ్చిన ఘటన ఒడిశా రాష్ట్రంలో వెలుగు చూసింది. రాష్ట్రంలో గత రెండ్రోజులుగా ప్రైవేటు వాహనాల డ్రైవర్లు సమ్మె నిర్వహిస్తుండడంతో.. ప్రయాణించేందుకు వాహనాలు లేక ఆమె కాలినడకన వెళ్లాల్సి వచ్చింది. వివరాల్లలోకి వెళితే.. నువాపడ జిల్లా సీనాపల్లి సమితి శికబాహల్ గ్రామానికి చెందిన మంగల్‌బారి మోహరా(92)కు అనే వృద్ధురాలికి ఇటీవల కుక్కకరిచింది. దీంతో ఆమె పక్క ఊరైన సీనాపల్లి సీహెచ్‌సీలో చికిత్స తీసుకుంది. అయితే బుధవారం ఆమె చివరి యాంటీ-రేబిస్ ఇంజెక్షన్ తీసుకోవాల్సి ఉంది. ఇందుకోసం ఆమె సీనాపల్లికి వెళ్లాలనుకుంది. కానీ రాష్ట్రంలో సమ్మె కారణంగా వారు వెళ్లేందుకు ఏ వాహనమూ దొకరలేదు.. దీంతో ఆమె తన కొడుకుతో పాటు తన గ్రామం నుంచి నుంచి 10 కి.మీ. దూరంలోని సీనాపల్లికి కాలినడకన వెళ్లి.. అక్కడ టీకా వేయించుకున్న తర్వాత మళ్లీ నడిచే ఇంటికి వచ్చారు. ఆరోగ్యం క్షీణించి, వయసు పైబడుతున్నప్పటికీ, ఆ వృద్ధ మహిళ చేతి కర్ర, తన కుమారుడు గురుదేవ్ సహాయంతో హాస్పిటల్‌కు వెళ్లిరాగలిగింది.ఈ ఘటనపై స్పందించిన డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గా చరణ్ బిషి మాట్లాడుతూ.. తాము సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ.. అవసరమైన సేవలకు మాత్రం ఎలాంటి అంతరాయం కలిగించలేదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబం ఈ ప్రత్యేక పరిస్థితి గురించి తమకు తెలియజేసి ఉంటే..తాము ఖచ్చితంగా వారికి అవసరమైన సహాయం అందించేవాళ్ళమని ఆయన తెలిపారు. వాహనాలు అందుబాటులో ఉన్నాయో లేదో తెలుసుకోవడం వారి కుటుంబ సభ్యుల బాధ్యత అని.. అలా చేయకుండా సంఘాన్ని నింధించడం సమంజసం కాదని ఆయన అన్నారు. ఆలా కాకపోతే వారు సహాయం కోసం అంబులెన్స్ ఫోన్ చేసి ఉండోచ్చని అన్నారు.



మరోవైపు ఇదే విషయంపై వృద్దురాలి కుమారుడు గురుదేవ్ మాట్లాడుతూ.. టీకా కోసం 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయవచ్చో లేదో తమకు ఖచ్చితంగా తెలియదని.. తాము వేరే వాళ్ల దగ్గర నుంచి ద్విచక్ర వాహనాన్ని అరువుగా తీసుకున్నా కూడా దానిపై తన తల్లి కూర్చోలేకపోయేదని తెలిపాడు. తమకు వేరే వాహనం దొరకలేదు కాబట్టే కాలినడకన వెళ్లి చికిత్స చేయించుకున్నట్టు గురుదేవ్ వివరించాడు.

## పక్కా భవన నిర్మాణాలకు నిధులు




అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ వసతిగృహాలు, మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలలకు స్థల సేకరణ చేస్తే భవన నిర్మాణాలకు నిధులు మంజూ రు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవనలో శనివారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స మీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్దె భ వనాల్లో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్ల భవనాల నిర్మాణానికి జి ల్లాల వారీగా స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు పం పించాలని కలెక్టర్లను ఆదేశించారు. నల్లగొండ జిల్లా లో 32 బీసీ సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు, సం క్షేమ వసతి గృహాలు ఉండగా సుమారు 30అద్దె భ వనాల్లోనే నడుస్తున్నాయని, వీటన్నింటికి పక్కా భ వనాలు నిర్మించేందుకు వెంటనే స్థలాలు చూసి ప్ర తిపాదనలు పంపించాలన్నారు. కులవృత్తులను కా పాడటంలో భాగంగా ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఈత చెట్లు, 5లక్షల తాటి చెట్లను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే కాటమ య్య రక్షణ కిట్లను ఉమ్మడినల్లగొండ జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి భద్రతలో భాగంగా ఉమ్మడి జిల్లాలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పే రుందని, వాటిని కొనసాగిస్తూనే అన్ని పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రత క్లబ్బులను ఏర్పాటు చే యాలన్నారు. మహాలక్ష్మి ప్రారంభించిన తర్వాత ఉ చిత బస్సు సౌకర్యం కింద 195కోట్ల మంది మహిళలు 6500కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్ర యాణం చేశారని తెలిపారు. ఆర్టీసీలో 3035 కొత్త ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ఎలక్ట్రిక్ల్ బస్సులను నడుపుతున్నామని, త్వరలోనే 2800 బస్సులు హైదరాబా ద్‌లో తిరిగే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. జి ల్లాకు 77 ఈవీ బస్సులను మంజూరు చేయగా, శనివారం సుమారు 40బస్సులను ప్రారంభించినట్లు తె లిపారు. నిజాం కాలం నాటి నార్కట్‌పల్లి బస్ డిపో ను దత్తత తీసుకొని డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తామని, వారం, పది రోజుల్లో రూటింగ్‌ను సెట్ చే స్తామని తెలిపారు. రోడ్డు భద్రతలో భాగంగా ట్రా ఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స రద్దు చేసే నిర్ణయం తీసుకున్నామని, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టులు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా అటవీశాఖ, డీఆర్‌డీవో, బీసీ సంక్షేమ శాఖలు సంయుక్తంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఈత, తాటివనాలను పెంచాలని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ, మిర్యాలగూడ, నార్కట్‌పల్లి బస్సులను పెంచాలని, బీసీ సంక్షేమ హాస్టళ్లు, భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. శాసనమండలి చైర్మన గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని, ముఖ్యంగా ప్ర జల్లో అవగాహన కల్పించాలని సూచించారు. దండు మల్కాపూర్‌లోని ఫిట్‌నెస్ సెంటర్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని అన్నారు.

నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి మా ట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టల్, ప్రభుత్వ భవనాలను ఇవ్వాలని, దీనివల్ల అద్దె బాధ తప్పుతుందని అన్నా రు. ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ డిగ్రీ కళాశాల భవనం మార్చాలని, బీసీ సంక్షేమ హాస్టల్‌కు మరమ్మతులు చేయించాల ని కోరారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పాత రోడ్లలో ని పలు బస్సులను రద్దు చేశారని, వాటిని పునరుద్ధరించాలని అన్నారు. మిర్యాలగూడలోని బీసీ సంక్షే మ హాస్టల్‌ను మార్చాలని కోరారు. నకిరేకల్ ఎమ్మె ల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో బస్సులు పెంచాలని అన్నారు. ముంబై, చిట్యాల బస్సును పునరుద్ధరించాలని, కేతేపల్లి మం డలం మూసీ గురుకుల పాఠశాల భవన నిర్మాణా న్ని పూర్తిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయ క్ మాట్లాడుతూ రవాణా, బీసీ సంక్షేమ వసతి గృ హాల విషయంలో జిల్లాకు ప్రాధాన్యమివ్వాలని కోరా రు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో ర హదారి భద్రతలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. మా రుమూల ప్రాంతాలకు ప్రత్యేక రూట్లను ఏర్పాటు చే యనున్నామని, ఈ ఏడాది ఈత ప్లాంటేషనపై ఎ క్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. యాదాద్రి భు వనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడు తూ బస్సుల నిర్వహణ, కాటమయ్య రక్షణ కిట్లు, బీ సీ సంక్షేమ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల గురించి వివరించారు. నల్లగొండ ఎస్పీ శరతచంద్ర పవార్ రహదారి భద్రతపై తెలియజేయగా, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఉప కమిషనర్ వాణి తమ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత, రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు గీత కార్మికులకు కాటమయ్య రక్షణకిట్లను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రులు, శాసనమండలి చైర్మన, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వనమహోత్సవం కింద మొక్కలను నాటారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

తిప్పర్తి, మాడ్గులపల్లి: నల్లగొండ జిల్లా తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభించారు. తిప్పర్తి కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో నూతనంగా నిర్మించిన అదనపు సమావేశపు హాల్‌ను ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మెక్కలు నాటారు. ప్రజలకు నాణ్యమైన వై ద్యం అందించాలని సూచించారు. మాడ్గులపల్లి మండల కేంద్రంలో రూ.30లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో రూ.14కోట్లతో సమీకృత భవనాలకు భూమి పూజ చేశారు. ప్రజా ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని మంత్రులు అన్నారు. పేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసి పేదల పక్షపాతిగా నిలిచామన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘన త కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత, ఎమ్మె ల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వే ముల వీరేశం, తహసీల్దార్లు పరశురాం, సురేషకుమార్, ఎంపీడీవోలు పి.వెంకటేశ్వరెడ్డి, తిరుమలస్వా మి, నాయకులు మాజీ జడ్పీటీసీలు పాశం రాం రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపతరెడ్డి, పుల్లెంల సైదులు, నాయకులు పురుషోత్తంరెడ్డి, ఏపీఎం చం ద్రశేఖర్, శ్యాంసుందర్, లింగారావు పాల్గొన్నారు.ఆయిల్‌ఫాం సాగును 50 వేల ఎకరాలకు పెంచాలి : మంత్రి వెంకట్‌రెడ్డి నల్లగొండ జిల్లాలో ఆయిల్‌ఫాం సాగును 50వేల ఎకరాలకు పెంచాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయంగా అధి క ఆదాయం ఇచ్చే ఆయిల్‌ఫాం, ఇతర ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. గంట కు 100 టన్నుల సామర్థ్యం కలిగిన ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీని సత్వరమే యుద్ధ ప్రాతిపాదికన నిర్మించి వచ్చే ఆగస్టు మాసంలో ప్రారంభించాలన్నారు. నీటి వసతులు ఉన్న రైతులందరూ ఆయిల్‌ఫాం సాగు చేయాలన్నారు. ప్రభుత్వం ఈ పంటలకు రాయితీతో పాటు మార్కెటింగ్ వసతి కల్పిస్తుందని తెలిపారు. సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి, పతంజలి డీజీఎం యాదగిరి, మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం

ఝముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి

౧–=ధర్మకర్తల ప్రమాణ స్వీకారం





**ఉప్పల్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్):** కుషాయిగూడ ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు , ధర్మకర్తలు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తలుగా సింగిరెడ్డి వెంకటరెడ్డి , తాళ్లపల్లి మేఘరాజు , మైలారపు సదానందం, నల్లచెరువుల రాకేష్ , కేసిరెడ్డి సుజీత్ రెడ్డి , ఇందూరి రమాదేవి , సార వినోద్ కుమార్ , మూర మోహన్ రెడ్డి , గద్దల క్రాంతి కుమార్ , మైలారం బాల నరసింహ, సింగిరెడ్డి బలవంత్ రెడ్డి, శ్రీ వెంకటరమణ చార్యులు ,ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టీ బోర్డు ప్రథమ కమిటీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ఈఓ వీరేశం , ఇన్స్పెక్టర్ ప్రణీత్ ,చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి , మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అంజి రెడ్డి , సీతారామ రెడ్డి , సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి ,ఏ ఎస్ రావు నగర్ అధ్యక్షులు కాశెట్టి ప్రసాద్ ,గడ్డం యాదగిరి, పోచయ్య, పెద్ది నాగరాజు, పెద్ది శీను, కాప్రా డివిజన్ అధ్యక్షుడు, కొబ్బరి నాగ శేషు,అజీజ్, భూపాల్ రెడ్డి, కే నాగరాజు, సుంకు శ్రీకాంత్ రెడ్డి,లింగం, మల్ రెడ్డి, బాబురావు, పూర్ణ యాదవ్, రాకేష్ యాదవ్, సత్యనారాయణ, సర్ఫరాజ్ , వంశీ, నరేందర్ గౌడ్, సంతోష్ చారి, వెంకటేష్ గౌడ్, నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు.

## ఇందిరా నగర్ లో నూతన మంచినీటి పైప్ లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు





**ఉప్పల్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్):**రామంతపూర్ డివిజన్‌లోని ఇంద్రనగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ లైన్ లో అత్యవసరంగా రూ. 5 లక్షలతో కొత్త వాటర్ పైప్‌లైన్ పనులను మంజూరు చేయించి స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చేతులమీదగా శనివారం పనులను ప్రారంభించారు.గత నెలలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి నెహ్రూ నగర్ బద్దిపోచమ్మ దేవాలయం వరకు సి.సి. రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవాలు జరిగాయి. అయితే నిర్మాణ ప్రాంతంలో వాటర్ పొల్యూషన్ సమస్య తలెత్తడంతో, రోడ్డు పనులను తాత్కాలికంగా నిలిపివేసి, కొత్త వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది. అందులో భాగంగా ఈరోజు పైప్ లైన్ పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్, సూపర్వైజర్ కిషన్, బండారు వెంకట్రావు, వేముల తిరుపతయ్య, భాస్కర్, ఆపిల్ శీను, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను, సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

౧– పాల్గొన్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి





**ఉప్పల్, జూలై 12( నమస్తే హైదరాబాద్):**

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని కృష్ణనగర్ రోడ్ నెంబర్ 5కె లో 14 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను, తిరుమలనగర్ కాలనీలో సీసీ కెమెరాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి శనివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉ ంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ రెడ్డి, సి.ఐ. భాస్కర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, మల్లేష్ గౌడ్, బాలయ్య గౌడ్, రాజు, రామకృష్ణ, చారి, అంజయ్య గౌడ్, ఉల్లెం బాలరాజు, దేవేందర్ కుమార్, నిసార్ అహ్మద్ గోరి కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్. వారి. మాచర్ల నియోజకవర్గం. బిషప్ జయప్రకాష్

**నమస్తే హైదరాబాద్ :** అండ్.మండలాల కమిటీ. నూతనంగా ఏకగ్రీవం ఎన్నిక. బిషప్. డాక్టర్. జయప్రకాష్ గంజికుంట. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. పల్నాడు డిస్టిక్ పాస్టర్స్.ఫెలోషిప్. వారి ఆధ్వర్యంలో. మాచర్ల.నియోజకవర్గ%శీ%. డైరెక్టర్. రెవ. వేల్పుల డానియల్ అండ్. గౌరవ అధ్యక్షులు. రెవ. ఉప్పు తల మార్క్ వారి.అధ్యక్షతలో. (సంఘ) పాస్టర్. పసల.రాజా. బ్రదర్ పాత నాగేశ్వరావు.గార్ల ఆహ్వానం మేరకు. మాచర్ల పట్టణంలో.యేసు దీవించును ప్రార్ధన మందిరం.లో. లీడర్స్ ఆత్మీయ సమావేశం. ఘనముగా జరిగినది.ఈ కార్యక్రమంలో. ప్రసంగికులు.గురజాల గౌరవ అధ్యక్షులు.రెవ. డాక్టర్. ఆదూరి మాణిక్యరావు దేవుని వాక్యాన్ని అందించారు. బిషప్ జయ ప్రకాష్ మాట్లాడుతూ ఈ ఫెలోషిప్.కు. సేవకుల,పట్ల ఉన్నటువంటి. బాధ్యతలు తెలియజేసి. ఫెలోషిప్ గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు సూచించారు. అందరూ ఐక్యంగా ఉ ండి ఈ ఫెలోషిప్ నీ ముందుకి సాగించాలని కోరారు. ఈ సమావేశంలో. ఫెలోషిప్ ద్వారా. మాచర్ల నియోజకవర్గ%శీ%.ప్రెసిడెంట్..రెవ.ఎ. ఆహారోను. మాచర్ల టౌన్ ప్రెసిడెంట్.రెవ.బి. టైటాస్. మాచర్ల రూరల్ ప్రెసిడెంట్. రెవ.ఎ. చిన కోటయ్య. వెల్దుర్తి ప్రెసిడెంట్. రెవ.ఎ. గురవయ్య. కారంపూడి ప్రెసిడెంట్. రెవ.ఇ. కృపారావు. రెంటచింతల ప్రెసిడెంట్.రెవ. డా!డి. ప్రభుదాస్. ఎన్నిక చేయబడ్డారు. ప్రెసిడెంట్ లందరూ.గ్రీటింగ్స్. తెలియజేశారు. అందరూ కలిసి. పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్. జయప్రకాష్ ని వారి సతీమణి పాస్టరమ్మ.విజయ సుశీలని. పెద్దలు. మాణిక్య రావు ని మార్క్.ని డేనియల్ ని. రాజాని. అభినందించి సన్మానిం చారు. ఇంకా. గౌరవ అధ్యక్షులు ని జనరల్ సెక్రెటర్లు ని ట్రెజరర్లు ని జాయింట్ సెక్రెటర్లుని. నియోజక వర్గ%శీ%. మరియు మండలాల వారీగా ఏకగ్రీవం ఎన్నిక చేయటం జరిగిం ది. నియోజ కవర్గస్థాయిలో. ఎంతోమంది దైవ సేవకులు విస్తృతంగా పాల్గొన్నారు.



ఈ కార్యక్రమం దేవుని నామానికి మహిమ కరముగా జరిగినది.

# హబ్సిగూడ మలబార్ గోల్డ్ షోరూంలో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ప్రదర్శన

**ఉప్పల్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ మలబార్ గోల్డ్ %ఒ% డైమండ్స్ షోరూంలో "ఆర్టిస్ట్రీ షో" బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శన నిర్వహించారు.ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తుంది.

ఈ ఆర్టిస్ట్రీ షోని ముఖ్య అతిధులు శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ %ఒ% డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ %ఒ% డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం మరియు పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి, "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ %ఒ% డైమండ్స్ హబ్సిగూడ షోరూంలో 11 జూలై నుండి 14 జూలై, 2025 వరకు నిర్వహించబడుతుందని షోరూం ప్రతినిధులు తెలిపారు.ఈ "ఆర్టిస్ట్రీ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందవచ్చునని తెలిపారు.బంగారు ఆభరణాల, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు, మరియు వజ్రాభరణాల వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు ఉందని అన్నారు.మలబార్ గోల్డ్ %ఒ% డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక



ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను ఇస్తున్నామని తెలిపారు.

# దొడ్డ నారాయణరావు గారి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణరావు గారి మరణం పట్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ తీవ్ర విచారణ వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి తెలియజేశారు దొడ్డ నారాయణరావు గారు తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితమైన పాత్రను నిర్వహించారని అంతేకాకుండా పిఎసిఎస్ చైర్మన్గా చిలుకూరు మండల అధ్యక్షునిగా పేద ప్రజల కోసం నిరంతరం సేవలందించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు అతని జీవించి ఉన్నంతకాలం అనేక ఒడిదుడుకులు వచ్చిన ఎర్రజెండాను వినకుండా తన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం పనిచేయడం అంటే దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాస్వామ్య లౌకిక శక్తులను ఏకం చేసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు

# దేశం లోనే మొట్టమొదటి సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్

**-మల్లాపూర్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు**

**-ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు**







ఉప్పల్, జూలై 12 ( నమస్తే హైదరాబాద్ ): మల్లాపూర్ డివిజన్, నాచారం డివిజన్, మీర్పేట్ డివిజన్ లకు చెందిన కాంగ్రెస్ నాయకులు మల్లాపూర్ లోని ఎలిఫెంట్ సర్కిల్ లో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర క్యాబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు ఆమోదం తెలుపడం హర్షించదగ్గ విషయం. ఇందుకు మనమంతా కృతజ్ఞత కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్,మిర్పేట్,నాచారం డివిజన్ల కాంగ్రెస్ బిసి నాయకులు,సినియర్ నాయకులు,అధ్యక్షులు, మహిళా నాయకురాలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ , ఎస్ సి , ఎస్ టి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ శౌర్య స్కూల్ లో ఘనంగా కిడ్స్ వల్డ్ ప్రారంభం





**బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్):** బోడుప్పల్ కార్పొరేషన్ గౌతమ్ నగర్ లోని శ్రీ శౌర్య స్కూల్ లో శుక్రవారం నాడు కిడ్స్ వల్డ్ ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ సీనిర్ నాయకులు, బోడుప్పల్ కాలనీల సంక్షేమ సంఘాల చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు కిడ్స్ వల్డ్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో కార్పొరేట్ విద్యాసంస్థలకంటే మెరుగైన విద్యను అందించడమే కాకుండా,ప్రతి విద్యార్థిలో ఉత్తమ ఫలితాలను చూపిస్తూ వివిధ రంగాల ఆట పాటలలో చిన్నారులను తీర్చి దిద్దుతూ ఇప్పుడు కార్పొరేట్ విద్యాసంస్థసలలో కూడా లేని, చిట్టీ చిట్టీ చిన్నారులకోసం, ఆధునీకరమైన, భద్రతగల ఆటవస్తువులను అందమైన, అ ఆహ్లాదకరమైన ఆట స్థలములు వంటివి ప్రతి సంవత్సరం పిల్లలకు అందుబాటులోకి తెస్తున్న స్కూల్ యాజమాన్యం హేమలత వెంకన్న కు డాక్టర్ రాపోలు రాములు శుభాకాంక్షలు తెలియజేసారు. పాఠశాల ఆవరణను, తరగతి గదులను, బోధనా పద్ధతులను పరిశీలించిన పిదప, హేమలత వెంకన్న ను అభినందించింది, శాలువాతో సత్కరించారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన మాజీ వార్డు మెంబెర్ కొత్త కిషోర్ గౌడ్ , స్థానిక మాజీ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్ కుమార్ ,స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ చంటి శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ ఈ ప్రాంత పేద ప్రజలకు కార్పొరేట్ విద్యాసంస్థలకంటే మెరుగైన విద్యను భోదిస్తూ అంకిత భావంతో, విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేరుకొనే విదంగా నిత్యం శ్రమిస్తున్న స్కూల్ యాజమాన్యం హేమలత వెంకన్న గార్లకు, పాఠశాల విద్యాపరంగా గతంలో కంటే ఇంకా ఎక్కువగా వారికి పూర్తి సహకారాణ్ణి అందిస్తామని తెలియజేసి, స్కూల్ యాజమాన్యాన్ని, పాఠశాల సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షులు లింకన్ , జనరల్ సెక్రటరీ గడ్డం యాదగిరి , ఫెడరేషన్ నాయకులు, స్థానిక నాయకులు బోడగళ్ల సదానంద్, బుక్కి దుర్గయ్య, గౌతమ్ నగర్ అధ్యక్షులు సారయ్య,గఫుర్, వెంకటేష్,రాహుల్, వికాస్ విద్యాసంస్థల చైర్మన్ నరేష్ రెడ్డి , ముద్ర స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ రమేష్ రావు ,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి క్రీడల్లో రాణిస్తే విశ్వ విజేతలు ....

## కల్వకుర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున....

**నమస్తే హైదరాబాద్ :** ఆగస్టు 3/4 తేదీల్లోహనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో జరగబోయే సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ కొరకై శనివారం ఉదయం కల్వకుర్తి లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన అండర్ 14,16,18,20 బాల బాలికలు, మెన్ అండ్ ఉమెన్ విభాగాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ లో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున. ఎస్సై మాధవరెడ్డి, ఎస్సై రాజశేఖర్ లు విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం క్రీడా ఎంపికలను జెండా ఊపి ప్రారంభించారు.తదనంతరం క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను ఉద్దేశించి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున మాట్లాడుతూ.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక దృఢత్వం తో పాటు దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకునే శక్తి సామర్థ్యాలు సిద్ధిస్తాయి.అందుచేత విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రీడల్లో పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగి విశ్వ విజేతలుగా ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడలతో స్నేహ సంబంధాలు అలవరుతాయి అలాగే శారీరక మానసిక ఉల్లాసం కలిగి క్రీడాకారులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని వారు సాధించే ప్రశంసా పత్రాలు మెడల్స్ చాలా చాలా ఉపయోగపడతాయని గుర్తు చేశారు .రాష్ట్ర , జాతీయ స్థాయిలో ప్రతిభా కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటా ఉంటుందని తెలియజేశారు. ఓడిపోయిన క్రీడాకారులు ఏ మాత్రం నిరాశ చెందకుండా మరింత సాధన చేస్తే వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో మంచి గుర్తింపు పొందుతారని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు,వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, సంయుక్త కార్యదర్శులు పరశురామ్, అంజయ్య లతో పాటు సీనియర్ క్రీడాకారుడు స్కైలాబ్, ప్రకాష్, రాజేంద్రప్రసాద్ అంజి జగన్ లు పాల్గొన్నారు. వీరితో పాటు పీ డీ లు ఎస్.ప్రసాద్ , ప్రకాష్ , మైబమ్మ , శారద , జగన్ , బాల శ్రీ, సుభాషిని, బాలయ్య . పీ ఈ టీ లు రాజేందర్, మల్లేష్రాధిక , విజయలక్ష్మి, గోమతి, అనిత, వెన్నెల, పద్మ, మల్లేష్ లతో పాటు మాజీ క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మబంధువు ఉత్తమ్

## మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్





**నమస్తే హైదరాబాద్ :** గిరిజనుల, పేదల పాలిట ఆత్మబంధువు మంత్రి ఉత్తమ్ అని పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ అన్నారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పలువురికి మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన మాలోత్ వినోద్ కు రూ 60 వేలు, బానోతు సైదా రూ 60 వేలు, మాలోతు సరోజ రూ 37 వేలు,బండావత్ రవి రూ 35 వేలు మంజూరి కాగా పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికే కాకుండా ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా నేనున్నానంటూ మంత్రి ఉత్తమ్ సహాయ సహకారాలు అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాండావత్ శివాజీ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండావత్ నగేష్, మార్కెట్ డైరెక్టర్ బండావత్ శ్రీను , బాలాజీ, నాగయ్య, కిషన్, రమణ, విక్రం, వినోద్, మధు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన కార్యకర్తలే పార్టీకి అండ

## ఏఎంసీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్



**నమస్తే హైదరాబాద్ :** పార్టీకి నిజమైన కార్యకర్తలే పార్టీకి అండ అని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు ఎల్లయ్య భార్య పల్లపు నరసమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో దశ దిశ కర్మ కార్యక్రమానికి ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని భర్త ఎల్లయ్యకు శనివారం అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ వార్డ్ నెంబర్ పల్లపు నాగేశ్వరరావు, దేవరంగుల వీరయ్య, కుడుముల రాంబాబు, గోపాల్, జయపాల్, కొండల్ వెంకటేష్, పాల్గొన్నారు

# విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం

ప్రతిభావంతు లైన విద్యార్థుల ఉన్నత చదువుకోసం పద్మశాలి అఫిషియల్స్, ప్రొఫెషనల్స్ అసోషియేషన్ (పోపా) చేయూత నిస్తుందని టెక్స్ టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గుడూరి ప్రవీణ్ కుమార్ అన్నారు. సిరిసిల్ల పద్మ శాలి కల్యాణ మండపంలో పద్మశాలి అఫిషియల్స్, ప్రోఫెషనల్స్ అసోషియేషన్ అధ్వర్యంలో శనివారం ప్రతిభావంతులైన విద్యా ర్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. అలాగే ఇంటర్మీడియేట్, ఎంసెట్, ఇంజనీరింగ్ వంటి కోర్సుల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. అలాగే పోపా సేవ ల్లో ప్రత్యక్ష భాగస్వాములను, ఆర్థిక విరాళాలు అందించిన దాతలను సన్మానించారు.

# సినిమా




## 100కు పైగా సినిమాలు.. చివరకు అనాథలా మరణించిన హీరోయిన్.

సినీరంగుల ప్రపంచంలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఎన్నో కష్టాలు, సవాళ్లను ఎదుర్కొని .. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. వరుస సినిమా అవకాశాలు అందుకుంటూ తక్కువ సమయంలోనే కెరీర్ స్టార్ట్ చేసింది.. ఒకప్పుడు ఆమె యాక్టింగ్ కు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉండేది. కానీ చేతినిండా సినిమాలతో బిజీగా ఉంటున్న సమయంలోనే వరుసగా ఫ్లాప్స్ రావడం.. దీంతో అవకాశాలు తగ్గిపోవడంతో మానసిక ఒత్తిడికి గురైంది. ఒకప్పుడు వెండితెరపై అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన ఆమె జీవితం మాత్రం విషాదంగ ముగిసింది. ఆమె పేరు అశ్విని. ఈతరం ప్రేక్షకులకు అంతగా తెలియదు. కానీ 90వ దశకం సినీప్రియులు మాత్రం ఆమెను మర్చిపోలేరు. అంతగా సహజ నటనతో ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది.

అశ్విని%ా% ఒకప్పుడు దక్షిణాదిలో స్టార్ హీరోయిన్. 90వ దశకంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. తెలుగులోని స్టార్ హీరోలతో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ టాలీవుడ్ ఇండస్ట్రీలో తక్కువ సినిమాలు చేసిన ఆమె.. ఎక్కువగా తమిళంలోనే నటించింది. నెల్లూరు జిల్లాలో పుట్టిన ఈ అచ్చతెలుగమ్మాయి.. బాలనటిగా తెరంగేట్రం చేసింది. దాదాపు 100కు పైగాసినిమాల్లో నటించి మెప్పించింది. చివరకు అనాథలా మరణించింది. ఆమె చనిపోయిన తర్వాత మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు మరో నటుడు సాయం చేయాల్సి వచ్చిందంటే.. ఆమె పరిస్థితి ఎంత దారుణంగా మారిందో చెప్పక్కర్లేదు.

సీనియర్ నటి భానుమతి తెరకెక్కించిన భక్త ధృవ సినిమాలో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది అశ్విని. ఆ తర్వాత ఇంటర్ చదువుతున్న సమయంలోనే కథానాయికగా అవకాశాలు అందుకుంది. అనాదిగా ఆడది, భలే తమ్ముడు, అరణ్య కాండ, కలియుగ పాండవులు, చూపులు కలిసిన శుభవేళ, పెళ్లి చేసి చూడు, కొడుకు దిద్దిన కాపురం వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. రచయిత పువియరుసు మనవడిని రహస్యంగా వివాహం చేసుకుంది. కానీ పెళ్లి తర్వాత జీవితం సరిగ్గా లేకపోవడం.. అవకాశాలు తగ్గిపోవడంతో మానసిక ఒత్తిడికి గురైంది. దీంతో ఆమె ఆరోగ్యంపై ప్రభావం చూపించింది. కొన్నాళ్లు అనారోగ్య సమస్యలతో బాధపడిన అశ్విని 2012 సెప్టెంబర్ 23న మరణించింది. ఆమె పార్థివదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు డబ్బులు లేకపోవడంతో తమిళ్ హీరో పార్తీబన్ సాయం అందించారట.





## బీ అలెర్ట్.. వర్షాకాలంలో మీరు ఈ తప్పులు చేస్తున్నారా..?

వర్షాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆహారం విషయంలో మరింత శ్రద్ధ వహించాలి. ఈ కాలంలో కొన్ని కూరగాయలపై బాక్టీరియా, ఫంగస్, క్రిములు ఎక్కువగా వృద్ధి చెందుతాయి. వాటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్ వచ్చే ప్రమాదం ఉంది. వర్షాలు కురుస్తున్నప్పుడు మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కొన్ని రకాల కూరగాయలను తినకుండా ఉండటం మంచిది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆకుకూరలు

పాలకూర, మునగాకు, చుక్కకూర, క్యాబేజీ లాంటి ఆకుకూరలు మామూలుగా ఆరోగ్యానికి మంచివి. కానీ వర్షాకాలంలో ఇవి తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పెరుగుతాయి. వర్షపు నీరు, తడి నేల వల్ల వాటిపై క్రిములు, సూక్ష్మజీవులు, పరాన్నజీవులు పేరుకుపోతాయి. మామూలు నీటితో కడిగినా ఇవి పూర్తిగా పోవడం కష్టం. పచ్చిగా లేదా సరిగ్గా శుభ్రం చేయకుండా తింటే జీర్ణ సమస్యలు వస్తాయి.

కాలీఫ్లవర్, బ్రోకలీ

కాలీఫ్లవర్, బ్రోకలీ నిర్మాణంలో చిన్న చిన్న రంధ్రాలుంటాయి. వాటిలో వర్షపు తేమ నిలిచిపోయే అవకాశం ఎక్కువ. అలాంటి తేమ ఉన్న చోట పురుగులు, క్రిములు, బ్యాక్టీరియా నివసిస్తాయి. సరిగ్గా శుభ్రం చేయకుండా తింటే అజీర్తి కలగవచ్చు. అందుకే వీటిని తినే ముందు ఉప్పు నీటిలో నానబెట్టి బాగా ఉడికించడం అవసరం.

పచ్చి కూరగాయలు

వర్షకాలంలో దోసకాయ, టమాటా, ముల్లంగి లాంటి తేమ ఎక్కువగా ఉండే కూరగాయలను పచ్చిగా తినడం మంచిది కాదు. ఈ కాలంలో సలాడ్ ల రూపంలో పచ్చి కూరగాయలు తినడం వల్ల అజీర్ణం, విరేచనాలు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. అందుకే వీటిని కొద్దిగా ఆవిరిపై ఉడికించడం లేదా మరిగించి తినడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

సీజనల్ కూరగాయలే మేలు

వర్షాకాలంలో మన ప్రాంతంలో కాలానికి తగ్గట్టు లభించే కూరగాయలను వాడటం చాలా మంచిది. ఉదాహరణకు సొరకాయ, కాకరకాయ, బీరకాయ లాంటి కూరగాయలు తేలికగా జీర్ణమవుతాయి. శుభ్రపరచడం కూడా సులభం. వీటిని త్వరగా వండుకోవచ్చు కాబట్టి శరీరంపై ఒత్తిడి తక్కువగా ఉంటుంది. వీటిలో తేమ తక్కువగా ఉంటుంది కనుక క్రిముల ముప్పు కూడా తక్కువ.

కూరగాయల శుభ్రత

తినే ముందు ప్రతి కూరగాయను చాలా సార్లు నీటితో కడగాలి. ఒకసారి కడిగిన తర్వాత ఉప్పు కలిపిన నీటిలో 10 నుంచి 15 నిమిషాలు నానబెట్టడం వల్ల సూక్ష్మజీవులు తొలగిపోతాయి. ఇలాంటి కూరగాయలను మరిగించడం లేదా ఆవిరిపై ఉడికించడమే ఉత్తమం. పచ్చిగా తినే అలవాటు మానేయడం ఆరోగ్యానికి మంచిది.

వర్షాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే.. తినే కూరగాయల ఎంపిక, శుభ్రత, వండే పద్ధతిపై శ్రద్ధ పెట్టాలి. కాలానుగుణంగా, తక్కువ తేమ ఉన్న కూరగాయలు తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చు.



## ఇలా తెల్ల శనగలు తింటే.. బరువు, షుగర్.. రెండూ తగ్గుతాయట..!

మధుమేహం.. ప్రస్తుతం షుగర్ వ్యాధి కామన్‌గా మారిపోయింది. సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా నేటి రోజుల్లో చాలా మంది ఈ షుగర్ బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయిందంటే.. దానిని పూర్తిగా నిర్మూలించలేం.. కానీ, సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. రక్తంలోని చక్కర పరిమాణాలు పెరగడంతో పాటు తగ్గడం వంటి సమస్యలకు అనేక కారణాలు ఉండవచ్చు. నిజానికి మంచి ఆహారం తీసుకుంటేనే షుగర్ లెవెల్ ఎల్లప్పుడు కంట్రోల్ గా ఉంటాయి. లేదంటే పెరగడం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి.అల్పాహారంలో ఎల్లప్పుడూ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (%+×%) కలిగిన ఆహార పదార్థాలు ఎక్కువగా ఉండేటట్టు చూసుకోండి. ఇలాంటివి తింటేనే షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజు తెల్ల శనగలను ఉడికించి తీసుకుంటే మంచి ఫలితాలు పొందుతారు. తెల్ల శెనగల్లు ఐరన్‌తో పాటు పొటాషియం ఎక్కువ, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (%+×%) ఎక్కువ కలిగి ఉంటాయి. కాబట్టి రోజు తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. తెల్ల శనగలను తినడం వల్ల సులభంగా బరువు కూడా తగ్గొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది వెయిట్ లాస్ అయ్యేలా చేస్తుంది. అలాగే తెల్ల శనగలను తినడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా పూర్తిగా తగ్గిపోతాయని నిపుణులు తెలుపుతున్నారు.

## నీ టైం బాగోలేదురా బుడ్డోడా.. వైభవ్ సూర్యవంశీకి ఊహించని షాక్




ఇంగ్లాండ్‌పై యూత్ వన్డే సిరీస్‌లో తన మెరుపు బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన 14 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి యూత్ టెస్ట్ సిరీస్ అంతగా అచ్చి రాలేదు. ఇంగ్లాండ్ అండర్-19, భారత్ అండర్-19 మధ్య బెకెన్‌హామ్‌లో జరుగుతున్న మొదటి యూత్ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో సూర్యవంశీ తక్కువ పరుగులకే అవుట్ అయ్యాడు. గతంలో వైభవ్ సూర్యవంశీ ప్రదర్శనలను చూసి క్రికెట్ అభిమానులు అతని నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఆశించారు.. కానీ అది నెరవేరలేదు.

బెకెన్‌హామ్‌లోని కెంట్ కౌంటీ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న మొదటి యూత్ టెస్ట్ మొదటి రోజున, వైభవ్ సూర్యవంశీ భారత్ అండర్-19 ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించడానికి ప్రయత్నించాడు. కానీ అతని ఇన్నింగ్స్ ఎక్కువసేపు సాగలేదు. అతను కేవలం 14 పరుగులకే అవుట్ అయ్యాడు. ఈ పర్యటనలో అతను 30 పరుగుల మార్కును చేరుకోలేకపోవడం ఇదే మొదటిసారి, కాబట్టి ఇది అతనికి ఒక నిరాశపరిచే సంఘటన. దీనికి ముందు తను ఈ పర్యటనలో ఆడిన ప్రతి ఇన్నింగ్స్‌లో 30కి పైగా పరుగులు సాధించాడు.

వైభవ్ సూర్యవంశీకి ఇది అతని యూత్ టెస్ట్ కెరీర్‌లో మూడో మ్యాచ్. దీనికి ముందు అతను ఆస్ట్రేలియా జట్టుతో 2 మ్యాచ్‌లు ఆడాడు. ఆ రెండు మ్యాచ్‌లలో అతను 108 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ కూడా ఉంది. అది భారత్ తరపున యూత్ టెస్ట్‌లలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు.వైభవ్ సూర్యవంశీ ఇటీవలే ముగిసిన ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డే సిరీస్‌లో తన దూకుడు బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ సిరీస్‌లో అతను 52 బంతుల్లో సెంచరీ సాధించి, యూత్ వన్డేలలో అతి చిన్న వయసులో సెంచరీ సాధించిన రికార్డును తన పేరు మీద నమోదు చేసుకున్నాడు. దీనితో పాటు తను ఒక మ్యాచ్‌లో 31 బంతుల్లో 86 పరుగులు చేసి, భారత్ 3-2తో సిరీస్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే టెస్ట్ ఫార్మాట్‌లో తన ఆరంభం అంత గొప్పగా లేదు.రాబోయే ఇన్నింగ్స్‌లలో అతను అద్భుతంగా రీఎంట్రీ ఇవ్వాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..